క్లుప్తంగా

మర్యాదపూర్వక కలయిక



వైఎస్సార్ సీపీ అధినేతతో శివరామకృష్ణ

చింతలపూడి: మండలంలోని రేచర్ల సర్పంచ్, వైఎస్సార్ సీపీ నాయకులు కె.శివరామకృష్ణ తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని వైఎస్ జగన్ ఆదేశించినట్లు శివరామకృష్ణ తెలిపారు. కార్యకర్తలకు అండగా ఉండాలని సూచించారని తెలిపారు.

సర్టిఫికెట్ కోర్స్ ప్రారంభం

జంగారెడ్డిగూడెం: రోజువారీ జీవితంలో ఆంగ్ల భాషా నైపుణ్యాలు అనే అంశంపై 45 రోజుల సర్టిఫికెట్ కోర్సు మంగళవారం జంగారెడ్డిగూడెం సీఎస్‌టీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రారంభించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ప్రసాద్‌బాబు మాట్లాడుతూ ఈ సర్టిఫికెట్ కోర్సులో నమోదు చేయించుకున్న విద్యార్థులు కోర్సు పూర్తయ్యే నాటికి ఆంగ్ల భాషలో నిర్భయంగా మాట్లాడగలగాలన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

లింగపాలెం: మండలంలోని ధర్మాజీగూడెం సబ్‌స్టేషన్‌లో విద్యుత్ మరమ్మతుల నిమిత్తం రెండు రోజులు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఈఈ అంబేడ్కర్ తెలిపారు. 10, 11 తేదీల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తామన్నారు. కావున సబ్‌స్టేషన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు. నరసన్నపాలెం సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల నిమిత్తం 10వ తేదీ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎన్నికలు

ద్వారకాతిరుమల: మండలంలోని తిరుమలంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థి నాయకుడు, ఉప నాయకుని ఎన్నికలను మంగళవారం ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఈ ఎన్నికలను నిర్వహించారు. పాఠశాల ఎస్‌పీఎల్‌గా 8 మంది పోటీ చేయగా అందులో ఎస్‌పీఎల్‌గా కె.చంటిబాబు, డిప్యూటీ ఎస్‌పీఎల్‌గా దేవి ప్రసన్న లక్ష్మి ఎన్నికయ్యారు. ఎస్‌పీఎల్, డిప్యూటీ ఎస్‌పీఎల్‌గా ఎన్నికైన విద్యార్థులను హెచ్ఎం శేషు కుమారితో పాటు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఫణి కుమార్, రాజేశ్వరమ్మ, హేమలత తదితరులు అభినందించారు.

సురవరం జీవితం యువతకు ఆదర్శం

కామవరపుకోట: సీపీఐ నేత సురవరం సుధాకర్ జీవితం నేటి యువతకు ఆదర్శమని సీపీఐ జిల్లా సమితి సభ్యుడు టీవీఎస్ రాజు తెలిపారు. సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేసి ఇటీవల మరణించిన సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సదస్సును జిల్లా సమితి సభ్యుడు టీవీఎస్ రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

కల్తీ మద్యం అమ్మకాల నిరోధానికి చర్యలు

జంగారెడ్డిగూడెం: ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో కల్తీ మద్యం అమ్మకాల నిరోధానికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనుబాబు అన్నారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆగస్టులో మండలంలోని వేగవరం గ్రామంలో 219 మద్యం సీసాలతో ఇద్దరిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ పంపించామన్నారు. విచారణలో మద్యం సీసాలకు మూతలను సప్లై చేసిన విజయవాడకు చెందిన మరో వ్యక్తిని అరెస్టు చేశామన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

జంగారెడ్డిగూడెం: మండలంలోని వేగవరం సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్టేషన్ రైటర్ పి.బాబూరావు తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని చిన్నవారిగూడేనికి చెందిన బొడ్డపాటి బుచ్చిబాబు పట్టణంలో ఒక రెస్టారెంట్‌లో కుక్‌గా పనిచేస్తున్నాడు మంగళవారం మధ్యాహ్నం విధులు ముగించుకుని తన స్నేహితుడితో మోటార్ సైకిల్‌పై చిన్నవారిగూడెం వెళుతున్నాడు. వేగవరం వచ్చేసరికి ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో బుచ్చిబాబుకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో అతడికి స్థానిక ఆసుపత్రిలో చికిత్స చేయించి, మెరుగైన వైద్యం కోసం ఏలూరు తరలించగా, అక్కడి నుంచి విజయవాడ తరలించారు. దీనిపై ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసినట్లు బాబూరావు తెలిపారు. కాగా, మోటార్‌సైకిల్ నడుపుతున్న బుచ్చిబాబు స్నేహితుడికి స్వల్ప గాయాలయ్యాయి.

విజయవంతమైన ‘అన్నదాత పోరు’

- అడుగడుగునా ఆంక్షలు.. అయినా ఆగని రైతులు
- ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేసిన వైఎస్సార్ సీపీ నాయకులు



జంగారెడ్డిగూడెంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి జెట్టి గురునాథరావుకు నోటీసులు జారీ చేస్తున్న పోలీసులు



జంగారెడ్డిగూడెంలో మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి, మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



బుట్టాయగూడెం నుంచి అన్నదాత పోరుకు బయలుదేరిన నాయకులు



కొయ్యలగూడెంలో అన్నదాత పోరు పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

జంగారెడ్డిగూడెం: అన్నదాత పోరుకు అడుగడుగునా ఆంక్షలు, నిర్బంధాలు కొనసాగినా జంగారెడ్డిగూడెంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి, మచిలీపట్నం పార్లమెంట్ పరిశీలకులు జెట్టి గురునాథరావు ఆధ్వర్యంలో కార్యక్రమం విజయవంతమైంది. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, ప్రజలు భారీ ఎత్తున తరలి వచ్చారు. పోలీసులు ఆంక్షలు విధిస్తూ జెట్టి గురునాథరావుకు, చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్ కంభం విజయరాజుకు నోటీసులు జారీ చేశారు. ప్రదర్శనలకు అనుమతి లేదని, నిర్వహించరాదని, కేవలం 10 నుంచి 15 మంది మాత్రమే ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం ఇవ్వాలని నోటీసులు ఇచ్చారు. దీంతో కొద్ది సేపు సీఐ ఎంవీ సుభాష్, ఎస్సై జబీర్‌తో జెట్టి గురునాథరావు, కంభం విజయరాజు, తెల్లం బాలరాజు మాట్లాడారు. అయినా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రదర్శనగా పాత బస్టాండ్ వరకు చేరుకుని అక్కడ వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్, రాష్ట్ర కార్యదర్శి జెట్టి గురునాథరావు, కారుమూరి సునీల్‌కుమార్, కంభం విజయరాజు, తెల్లం రాజ్యలక్ష్మి, వాసిరెడ్డి మధు, తెల్లం బాలరాజు, బత్తిన లక్ష్మిలు మాట్లాడారు. పోలవరం, జంగారెడ్డిగూడెం పోలీస్ సర్కిల్ పరిధిలోని జంగారెడ్డిగూడెం డీఎస్పీ యు.రవిచంద్ర ఆధ్వర్యంలో సీఐలు, ఎస్సైలు, సిబ్బంది భారీ ఎత్తున మోహరించారు. పోలీసులు డ్రోన్ సహాయంతో కార్యక్రమాన్ని చిత్రీకరించారు. ముఖ్య నాయకులను మాత్రమే ఆర్డీవో కార్యాలయానికి అనుమతించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ఆర్డీవో ఎంవీ రమణకు వినతిపత్రం సమర్పించారు.

వైఎస్సార్ సీపీలో జోష్

జెట్టి గురునాథరావు ఆధ్వర్యంలో భారీగా నిర్వహించిన అన్నదాత పోరు కార్యక్రమం విజయవంతమవడంతో వైఎస్సార్ సీపీలో జోష్ నింపింది. వైఎస్సార్ సీపీ అటు రైతులకు అండగా నిలబడటంతో రైతుల్లో నమ్మకం ఏర్పడి భరోసాని నింపింది. ఆయా కార్యక్రమాల్లో పార్టీ జిల్లా మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు జగ్గవరపు జానకి రెడ్డి, జిల్లా మున్సిపల్ విభాగం అధ్యక్షులు బొడ్డు వెంకటేశ్వరరావు, త్సల్లాబత్తుల శ్రీనివాసరావు, జంగారెడ్డిగూడెం పట్టణ కమిటీ అధ్యక్షులు కర్పూరం గుప్త, నాలుగుమండలాల అధ్యక్షులు ఓరుగంటి నాగేంద్ర, రమేష్‌రెడ్డి, అన్నపనేని శాంతారావు, రాయంకుల సత్యనారాయణ, గంజిమాల రామారావు, రాష్ట్ర పంచాయతీ రాజ్ విభాగం కార్యదర్శులు మల్నీడి బాబి, చిలుకూరి జ్ఞానారెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శులు కుక్కల ధర్మరాజు, గురజాల పార్థసారధి, ముప్పిడి శ్రీనివాసరావు, బత్తిన చిన్న, ఘంటశాల గాంధీ, మంతెన సోమరాజు, తుమ్మలపల్లి గంగరాజు, గంటా శ్రీనివాసరావు, అల్లూరి రత్నాజీ, సుంకర వెంకటరెడ్డి, కొల్లూరి రాంబాబు, ఎస్‌వీపీకేహెచ్ శ్రీనురాజు, ఆరేటి సత్యనారాయణ, చింతలపూడి, పోలవరం నియోజకవర్గాల్లోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్‌లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పాల్గొన్నారు.

ఎరువుల పంపిణీ సక్రమంగా లేదు

వైఎస్సార్‌సీపీ పోలవరం నియోజకవర్గ కన్వీనర్ తెల్లం రాజ్యలక్ష్మి మాట్లాడుతూ రైతులకు బాసటగా నిలవాలనే ఉద్దేశ్యంతో అన్నదాత పోరు కార్యక్రమం నిర్వహించామన్నారు. రైతులకు సకాలంలో ఎరువులు, యూరియా అందక ఇబ్బందులు పడుతున్నారన్నారు. జగనన్న ప్రభుత్వంలో రైతులు రాజులా బ్రతికారని, అటువంటి రైతు కూటమి ప్రభుత్వంలో దగా పడుతున్నారన్నారు. యూరియా కొరత ఏర్పడటానికి కారణాలు తెలుసుకుని దోషులను శిక్షించాలని కోరారు. రైతులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. ఏలూరు జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు వాసిరెడ్డి మధు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులను అణిచివేసే ధోరణిలో ఉందన్నారు. యూరియా లేదంటే తెచ్చేది పోయి, యూరియా వల్ల నష్టాలు ఉన్నాయని చెప్పడం ప్రభుత్వ తీరు అర్థమవుతోంది. వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ముందుకు వచ్చిన తరువాతే యూరియాను అందుబాటులోకి తెస్తున్నారు. వైఎస్సార్ సీపీ ఎప్పుడూ ప్రజల పక్షాన ఉంటుంది. జంగారెడ్డిగూడెం మున్సిపల్ ఛైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి మాట్లాడుతూ దాచిన యూరియాను బయటకు తెచ్చి రైతుల యూరియా అవసరాలు తీర్చాలి. గతంలో వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఇటువంటి పరిస్థితులు లేకుండా, రైతు రాజులా ఉండేవారని, నేడు ప్రతీ విషయానికి కష్టపడాల్సి వస్తోందన్నారు. ప్రజలు, రైతులు, అన్ని వర్గాల వారు సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డే రావాలని కోరుకుంటున్నారు. తొలుత జెట్టి గురునాథరావు కార్యాలయం నుంచి ప్రదర్శనగా బయలుదేరి పాత బస్టాండ్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పోలీసులు ఆంక్షలతో బయలుదేరి ఆర్డీవో కార్యాలయానికి చేరుకుని ఆర్డీవో ఎంవీ రమణకు వినతిపత్రం అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ జిల్లా మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు జగ్గవరపు జానకి రెడ్డి, జిల్లా మున్సిపల్ విభాగం అధ్యక్షులు బొడ్డు వెంకటేశ్వరరావు, త్సల్లాబత్తుల శ్రీనివాసరావు, జంగారెడ్డిగూడెం పట్టణ కమిటీ అధ్యక్షులు కర్పూరం గుప్త, నాలుగుమండలాల అధ్యక్షులు ఓరుగంటి నాగేంద్ర, రమేష్‌రెడ్డి, అన్నపనేని శాంతారావు, రాయంకుల సత్యనారాయణ, గంజిమాల రామారావు, రాష్ట్ర పంచాయతీ రాజ్ విభాగం కార్యదర్శులు మల్నీడి బాబి, చిలుకూరి జ్ఞానారెడ్డి, రాష్ట్ర బీసీసెల్ కార్యదర్శులు కుక్కల ధర్మరాజు, గురజాల పార్థసారధి, ముప్పిడి శ్రీనివాసరావు, బత్తిన చిన్న, ఘంటశాల గాంధీ, మంతెన సోమరాజు, తుమ్మలపల్లి గంగరాజు, గంటా శ్రీనివాసరావు, అల్లూరి రత్నాజీ, సుంకర వెంకటరెడ్డి, కొల్లూరి రాంబాబు, ఎస్‌వీపీకేహెచ్ శ్రీనురాజు, ఆరేటి సత్యనారాయణ, చింతలపూడి, పోలవరం నియోజకవర్గాల్లోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్‌లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పెద్దెత్తున పాల్గొన్నారు.

రైతులకు ఎరువులు దొరకడం లేదు

బుట్టాయగూడెం: జంగారెడ్డిగూడెం ఆర్డీఓ కార్యాలయం వద్ద జరిగే అన్నదాత పోరు కార్యక్రమానికి బుట్టాయగూడెం మండలం నుంచి మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త తెల్లం రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తరలి వెళ్లారు. స్థానిక బుట్టాయగూడెం శివాలయం నుంచి ర్యాలీగా బయలు దేరి వెళ్లారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బాలరాజు, రాజ్యలక్ష్మి మాట్లాడుతూ నేడు అన్నదాతలు అనేక సమస్యలతో అల్లాడుతుంటే కూటమి ప్రభుత్వం మొద్దు నిద్ర పోతుందని విమర్శించారు. రైతులకు అవసరమైన యూరియా అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ప్రస్తుతం కూటమి పాలన చూస్తున్న ప్రజలు వచ్చే ఎన్నికల్లో మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఆరేటి సత్యనారాయణ, సయ్యద్‌బాజీ, తాళ్లూరి ప్రసాద్, మొడియం రామతులసి, తెల్లం వెంకాయమ్మ, బన్నె బుచ్చిరాజు, ఉయికే బొజ్జి తదితరులు పాల్గొన్నారు.

రైతన్నకు బాసటగా..

చింతలపూడి: రైతన్నకు బాసటగా నేడు వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో చేపట్టిన అన్నదాత పోరు కార్యక్రమానికి మండలం నుంచి పెద్ద ఎత్తున వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. మంగళవారం స్థానిక ఫైర్ స్టేషన్ వద్ద మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షురాలు జగ్గవరపు జానకిరెడ్డి, మండల వైసీపీ అధ్యక్షులు ఎస్ రమేష్ రెడ్డి, నాయకత్వంలో ర్యాలీగా జంగారెడ్డిగూడెం తరలి వెళ్లారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు జగ్గవరపు జానకిరెడ్డి, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు ఎస్.రమేష్ రెడ్డి, జెడ్పీటీసీ ఎం.నీరజా సుధాకర్, ప్రగడవరం సర్పంచ్ టి.భూపతి, బుల్లా దాసు, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస రెడ్డి, గొంది రాజు, వైఎస్సార్ సీపీ నాయకులు సీహెచ్ జానారెడ్డి, కొప్పుల నాగేశ్వరరావు, ఎస్.కాంతారావు, అలవాల ఖాదర్ బాబురెడ్డి, కె.చండీప్రియ, ఎం.గురుబ్రహ్మం, విద్యాసాగర్, దుర్గారావు, కె.ఏలియా, ఎ.సుబ్బారావు, గోపాలకృష్ణ, టి. చిన్న కుటుంబరావు, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వంలో చలనం రావాలి

కొయ్యలగూడెం: వైఎస్సార్ సీపీ చేపట్టిన అన్నదాత పోరు ఆందోళనతో కూటమి ప్రభుత్వంలో చలనం కలిగి రైతులకు యూరియా అందజేయాలని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మంతెన సోమరాజు పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు అన్నదాత పోరు కార్యక్రమానికి మండల కన్వీనర్ తుమ్మలపల్లి గంగరాజు ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డీవో కార్యాలయానికి పార్టీ శ్రేణులతో కలిసి భారీగా తరలి వెళ్లారు. ముందుగా మహానేత వైఎస్సార్ విగ్రహం వద్ద నిర్వహించిన అన్నదాత పోరు పోస్టర్లను ఆయన పార్టీ శ్రేణులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ గంజిమాల రామారావు, వైఎస్సార్ సీపీ నాయకులు గంటా శ్రీను, చిటికెన శ్రీను, నూకల రాము, బిరుదుగడ్డ ప్రేమ్‌కుమార్, మారిశెట్టి శ్రీను, దూలపల్లి కాంతారావు, ఎస్‌కే బాజీ, తాడిగడప రామకృష్ణ, గంటా రమేష్, ఊసల రాజేష్, చిటికెన నాగార్జున, మోపిదేవి వాసు, తొంటా వాసు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు రైతులే బుద్ధి చెబుతారు



ద్వారకాతిరుమల నుంచి కొవ్వూరులో అన్నదాత పోరుకు తరలిన నేతలు



కుక్కునూరు నుంచి అన్నదాత పోరుకు తరలివెళుతున్న నాయకులు

మాజీ హోం మంత్రి తానేటి వనిత

ద్వారకాతిరుమల: రైతులను దగా చేసిన సీఎం చంద్రబాబుకు తగిన బుద్ధి చెప్పడానికి అన్నదాతలు సిద్ధంగా ఉన్నారని మాజీ హోం మంత్రి, వైఎస్సార్ సీపీ గోపాలపురం నియోజకవర్గ ఇన్‌చార్జి తానేటి వనిత అన్నారు. యూరియా, రైతు సమస్యలపై వైఎస్సార్ సీపీ చేపట్టిన అన్నదాత పోరు కార్యక్రమానికి ద్వారకాతిరుమల మండలం నుంచి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు కొవ్వూరు ఆర్డీవో కార్యాలయానికి మంగళవారం తరలివెళ్లారు. ముందుగా కొవ్వూరులోని అభయాంజనేయుని విగ్రహ కూడలికి చేరుకుని, అక్కడి నుంచి పార్టీ గోపాలపురం, కొవ్వూరు, నిడదవోలు నియోజకవర్గాల పార్టీ ఇన్చార్జిలు తానేటి వనిత, తలారి వెంకట్రావు, జి.శ్రీనివాసనాయుడు కలిసి ర్యాలీగా ఆర్డీవో కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం ఆర్డీవోకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వనిత మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులకు కనీసం యూరియా కూడా అందించలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉండటం సిగ్గు చేటన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, పాకలపాటి త్యాగభీమేశ్వరరావు, పొనమాల ఉమామహేశ్వరరావు, బాలం వెంకటేశ్వరరావు, బొండాడ వెంకన్నబాబు, రుద్ర శివాజీ, షేక్ మస్తాన్ బాషా, బిరుదుగడ్డ బజారయ్య, దాసరి ఏసురత్నం, పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, జంగా కృష్ణారెడ్డి, దాకారపు బంగారమ్మ, మల్లిపూడి నాగమణి, దొప్పసాని రాధాకృష్ణ, రాంబాబు, కేజీఆర్, భోగరాజు చిన్నీ, గుర్రాల లక్ష్మణ్ తదితరులున్నారు.

అన్నదాత పోరు కు తరలివెళ్లిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు

కుక్కునూరు: కూటమి ప్రభుత్వం రైతుల విషయంలో వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం జంగారెడ్డిగూడెంలో అన్నదాత పోరు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు తాండ్ర రాజేష్ నేతృత్వంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కుక్కునూరులో తాండ్ర రాజేష్ మాట్లాడుతూ అన్నదాతల ఉసురు కూటమి ప్రభుత్వానికి తప్పనిసరిగా తగులుతుందన్నారు. తరలి వెళ్లిన వారిలో జెడ్పీటీసీ కుంజా నాగేశ్వరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జంగారెడ్డిగూడెంలో బారీ కేడ్‌లు పెట్టి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలను అడ్డుకుంటున్న పోలీసులు



జంగారెడ్డిగూడెంలో కొవ్వూరు రోడ్డులో వైస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలను చెల్లా చెదురు చేస్తున్న పోలీసులు



జంగారెడ్డిగూడెంలో అన్నదాత పోరులో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులను నిలువరిస్తున్న పోలీసులు



చింతలపూడి నుంచి అన్నదాత పోరుకు తరలివెళుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

15 నుంచి ఉపాధ్యాయుల రణభేరి

చింతలపూడి: ఉపాధ్యాయుల డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 15 నుంచి 19 వరకూ రణభేరి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రవి కుమార్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం చింతలపూడిలో రణభేరీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ డిమాండ్లు నెరవేరని పక్షంలో ఈ నెల 25న విజయవాడలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పురేటి శ్రీనివాసరావు, దామోదర్, ప్రేమ్ కుమార్, లక్ష్మణరావు, ఆర్.శేఖర్, కంచర్ల బుచ్చిబాబు, చెంచెంరాజు, రామాంజిబాబు, అవినాష్, శ్రీనివాసరావు, హేమ్లా నాయక్, కృష్ణ, చింతలపూడి, టీ. నరసాపురం సభ్యులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

ద్వారకాతిరుమల: రాష్ట్రంలో విద్యా, ఆర్థిక రంగాల్లోని సమస్యల పరిష్కారానికి ఏపీ యూటీఎఫ్ ఆధ్వర్యంలో రణభేరి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు ఆ శాఖ జిల్లా కార్యదర్శి జి.దేవానందరావు తెలిపారు. అందులో భాగంగా స్థానిక విద్యా వనరుల కేంద్రం వద్ద మంగళవారం యూటీఎఫ్ నేతలు రణభేరి పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.జయరాజు, కట్టా శ్రీనివాసరావు, సహాధ్యక్షులు పాడుదోలు రాంబాబు, కోశాధికారి ఎ.చిన్నబాబు, జిల్లా కౌన్సిలర్ టి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

షిఫ్ట్ ఆపరేటర్లను వేధించడం దారుణం

జంగారెడ్డిగూడెం: విద్యుత్ సబ్ స్టేషన్లలో పని చేస్తున్న షిఫ్ట్ ఆపరేటర్లను జంగారెడ్డిగూడెం డీఈఈ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ఇది చాలా దారుణమని యూఈఈసీడబ్ల్యూయూహెచ్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.బాలకాశి పేర్కొన్నారు. యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయుసీ అనుబంధం) జంగారెడ్డిగూడెం డివిజన్ సమావేశం జంగారెడ్డిగూడెం పట్టణంలోని టౌన్ హాల్‌లో డివిజన్ అధ్యక్షులు దొండపాటి నాగేంద్ర అధ్యక్షతన నిర్వహించారు. ఏఐటీయూసీ నాయకులు కుంచె వసంతరావు, కె.హనుమంతరావు, బండ్రెడ్డి చంద్రశేఖర్, సత్యనారాయణ, కె.కృష్ణచైతన్య పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

కొయ్యలగూడెం: రాజవరం, యర్రంపేట గ్రామాలలోని ఎరువుల దుకాణాలలో ప్రభుత్వ అధికారులు మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఏలూరు జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సీఐ పి.శివరామకృష్ణ, ఎస్సై కె.సీతారాంబాబు, మండల వ్యవసాయశాఖ అధికారి కేవీఎస్ పోసారావులు సంయుక్తంగా ఎరువుల దుకాణాలను సిబ్బందితో కలిసి ఏక సమయంలో తనిఖీలు చేపట్టారు. తనిఖీలలో రాజవరం సత్య శ్రీ దుర్గా ఏజెన్సీస్ షాపును తనిఖీ చేయగా ఎస్ఎస్‌పీ 99 బస్తాలు, యూరియా 8 బస్తాలు వ్యత్యాసం ఉండడం గమనించి వారిపై 6ఏ కేసు నమోదు చేశామన్నారు. వీటి విలువ రూ.1,59,995 ఉంటుందన్నారు. ఎరువులను బ్లాక్ మార్కెట్లో విక్రయిస్తే చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

క్లుప్తంగా..

జీఎస్టీ వ్యవస్థీకరణతో భారత్ అగ్రగామి

కొయ్యలగూడెం: జీఎస్టీని పునః వ్యవస్థీకరించడం వలన భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోనే రెండు లేదా మూడో స్థానంలో నిలవబోతుందని రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం పొంగుటూరు సమీపంలోని సియా ఆయిల్ ఫిల్లింగ్ స్టేషన్ వద్ద బీజేపీ మహిళా మోర్చ నాయకురాలు ఎస్ఆర్ఆర్ సుభద్రాదేవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. బి.నిర్మల కిషోర్, కారింకి శ్రీనివాస్, కట్టా సత్యనారాయణ, ఎస్ఆర్ఆర్ నరసింహారాజు గోలిశెట్టి వాసు తదితరులు పాల్గొన్నారు.

బీసీ హాస్టళ్ల తరలింపు ప్రక్రియ నిలిపివేయాలి

ప్రభుత్వ బీసీ హాస్టళ్ల తరలింపు ప్రక్రియను నిలిపివేయాలని వైఎస్సార్ సీపీ నాయకులతో సహా అఖిలపక్ష రాజకీయ పార్టీలకు చెందిన బీసీ సంఘాల నేతలు ఎంపీ పాకా సత్యనారాయణను కోరారు. దీనిపై స్పందించిన ఎంపీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి చిటికెన శ్రీనివాస్ ఆధ్వర్యంలో గౌడ సంఘం నేతలు ఎంపీని సత్కరించారు. బీసీ నేతలు కాశగాని గోఖలే, మాజీ ఎంపీపీ మట్టా సత్తిపండు, మట్టా సత్యనారాయణ, మట్టా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మద్దిలో ప్రత్యేక పూజలు

జంగారెడ్డిగూడెం: స్వయంభు శ్రీమద్ది ఆంజనేయస్వామి ఆలయం మంగళవారం హనుమన్నామ స్మరణతో మార్మోగింది. తెల్లవారు జామున ఆలయ అర్చకులు స్వామి వారికి ప్రభాత సేవ, నిత్యార్చన పూజలు నిర్వహించారు. మంగళవారం మధ్యాహ్నం వరకు దేవస్థానానికి పలు సేవలు, విరాళాల ద్వారా రూ.2,14,452 సమకూరింది. ఏర్పాట్లను కార్య నిర్వాహణాధికారిణి ఆర్‌వీ చందన పర్యవేక్షించారు.

పారిశుధ్య పనుల పరిశీలన

లింగపాలెం: మండలంలోని రంగాపురం గ్రామ పంచాయతీని మంగళవారం జిల్లా పంచాయతీ అధికారి కె.అనురాధ పరిశీలించారు. శానిటేషన్ పనులను పరిశీలించి, ప్రతి ఇంటి నుంచి తడి చెత్త పొడి చెత్త వేరు చేసి సేకరించుట, ఐవీఆర్ఎస్ కాల్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించుట, ఎస్‌డబ్ల్యూపీసీ పనులను పరిశీలించారు.

లంబోదరునికి జంబో నైవేద్యం

కొయ్యలగూడెం: వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా కో-ఆపరేటివ్ బ్యాంకు వీధిలో ఏర్పాటు చేసిన గణనాథుని శిబిరంలో మంగళవారం భక్తులకు మహా అన్నసమారాధన నిర్వహించారు. శ్రీవరసిద్ధి వినాయక ఉత్సవాల సందర్భంగా మూడు వేల మందికి పైగా భక్తులు అన్న సమారాధనలో పాల్గొని స్వామివారి ప్రసాదాలు స్వీకరించారు. మహిళలు సుమారు నలభై రకాల పిండి వంటలతో స్వామి వారికి మహా నైవేద్యం సమర్పించారు. బుధవారం స్వామివారి ఊరేగింపు నిమజ్జనోత్సవం కార్యక్రమాలు నిర్వహించనున్నారు.